- గాజాపై ఇజ్రాయెల్ దాడులు విస్తృతం
- రాజస్థాన్‌లో భారీగా ఎన్నికల తాయిలాలు
- ఉల్లి ఎగుమతులపై కేంద్రం ఆంక్షలు
- హీరానందానీకి లాగిన్ ఇచ్చా: మొయిత్రా
- ముకేశ్ అంబానీకి బెదిరింపు మెయిల్

-లోపలి పేజీల్లో..

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 29.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+4+16/12+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+16/12+32 Pages Sunday Supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 124 ‖ వెల (Price) రూ.8.00 | పాడ్యమి

ఆదివారం, సూర్యోదయం: 6-13, సూర్యాస్తమయం: 5-46. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు
ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి రాత్రి 11-53 వరకు. నక్షత్రం: భరణి తెల్లవారుజామున 4-41 వరకు.
వర్జ్యం: పగలు 3-01 నుంచి పగలు 4-33 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-18 నుంచి సాయంత్రం 4-59 వరకు.
దుర్ముహూర్తం: సాయంత్రం 4-13 నుంచి సాయంత్రం 4-59 వరకు. అమృతకాలం: రాత్రి 12-08 నుంచి రాత్రి 1-39 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# కొట్లాటల కాంగ్రెస్

## టికెట్ల కోసం రచ్చరచ్చ... గాంధీభవన్‌పై దాడి.. ధర్నాలు

## ఎక్కడికక్కడ తిరుగుబాట్లు.. రేవంత్ బేరాలపై విమర్శలు

### పార్టీకి పలువురి రాజీనామా

హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల ప్రకటన కాంగ్రెస్‌లో కల్లోలం రేపింది. పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్‌తోపాటు అభ్యర్థులను ప్రకటించిన అన్ని చోట్లా పార్టీ కార్యాలయాల్లో శుక్రవారం తిరుగుబాటుదారులు రచ్చరచ్చ చేశారు. టికెట్లు ఆశించి భంగపడ్డ నేతల అనుచరులు విధ్వంసాలకు దిగారు. జూబ్లీహిల్స్ టికెట్ ఆశించి భంగపడ్డ విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరులు ఏకంగా గాంధీభవన్‌పై దాడిచేసి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలను చించేశారు. కాంగ్రెస్ జెండాలను తగుల బెట్టారు. అసెంబ్లీ ఎన్నికల కోసం శుక్రవారం 45 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ రెండో జాబితా విడుదల చేసిన అనంతరం అన్ని నియోజకవర్గాల్లోనూ అసంతృప్తి వ్యక్తమవుతున్నది. టికెట్ దక్కక పోవడంతో పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేస్తున్నారు. తొలి జాబితా విడుదల సందర్భంలో కూడా ఇదే పరిస్థితి కనిపించింది. గాంధీభవన్ 'ధర్నాచౌక్'గా మారిపోయింది. రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకొన్నారని ఆరోపిస్తూ గద్వాల నేత కురవ విజయ్‌కుమార్ ఏకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కు ఫిర్యాదు చేశారు. ఇప్పుడు రెండో జాబితా విడుదల › 4వ పేజీలో

గాంధీభవన్‌లో ఆగ్రహంతో రేవంత్ ఫ్లెక్సీని తన్నుతున్న ఓ కాంగ్రెస్ కార్యకర్త (ఇన్‌సెట్) ఓ కార్యకర్త విసిరిన ఇటుక

## రేవంత్ చేతిలో పార్టీ ఖతం

- భ్రష్టు పట్టించేందుకే వచ్చాడు
- మలక్‌పేట అసెంబ్లీ టికెట్‌ను 10 కోట్లకు అమ్ముకున్నాడు
- షాపింగ్‌మాల్‌లా గాంధీభవన్
- సర్వేల పేరుతో భారీ స్కాం
- కోట్లు గుమ్మరిస్తేనే చాన్స్
- ఏఐసీసీ హెడ్‌క్వార్టరే కేంద్రం
- కాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మన్ అబ్దుల్లా సోహైల్ ధ్వజం
- పార్టీకి రాజీనామా › 5

## కర్ణాటకలో రైతులకు కరెంటు 5 గంటలే ఇస్తున్నం!

- 7 గంటలు ఇవ్వాలనుకున్నం
- కానీ, 5 గంటలే ఇవ్వగలిగినం
- కావాలంటే బస్సులు పెడతాం
- ఎవరైనా వచ్చి చూసుకోవచ్చు
- పీసీసీ చీఫ్, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఒప్పుకోలు

హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): గ్యారెంటీలు కాటగలిసాయి, వారెంటీలు మంటగలిసాయి. కర్ణాటకలో వ్యవసాయానికి 5 గంటల కరెంటే ఇస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ సోకాల్డ్ వ్యూహకర్త, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి నిస్సిగ్గుగా ప్రకటించుకున్నారు. పైగా అదేదో ఘనతైనట్టు బస్సులు పెడతాం.. కర్ణాటకకు వచ్చి చూడండి అని తెలంగాణ నేతలను సిగ్గువిడిచి ఆహ్వానించారు. ''కర్ణాటకలో మేం ప్రతి రైతుకు 5 గంటల కరెంట్ ఇస్తున్నాం' (వీ ఆర్ గివింగ్ 5 అవర్స్ పవర్ టు ఎవ్రీ ఫార్మర్ ఇన్ ది స్టేట్ ఆఫ్ కర్ణాటక) అని శివకుమార్ శనివారం తాండూరు రోడ్‌షోలో ప్రజల సాక్షిగా స్వయంగా వెల్లడించారు. ''7 గంటల కరెంట్ ఇస్తామనుకున్నాం.. కానీ ఇవ్వలేకపోయాం. అందుకు కారణం గతంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం'' అని ఆయన తప్పించుకొనే ప్రయత్నం చేశారు. అదే సమయంలో 5 గంటల కరెంటేదో గొప్పైనట్టు తెలంగాణ నేతలు అక్కడికి వచ్చి చూడాలని, కావాలంటే బస్సులు › 7వ పేజీలో




## భారత తీరం.. అదానీ పరం

ప్రధాని మోదీ ఆప్తమిత్రుడి చేతిలో 14 పోర్టులు

- ప్రతి 500 కిలోమీటర్ల దూరంలో ఒక అదానీ పోర్టు
- మొత్తం కార్గోలో 24% నిర్వహణ ఆ కంపెనీ కిందే
- ఒక ప్రైవేట్ కంపెనీకి పోర్టులు కట్టబెట్టడం ముప్పే
- ప్రభుత్వ మాజీ అధికారులు, నిపుణుల ఆందోళన › 10
- ఇప్పటికే డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా ముంద్రా పోర్ట్
- 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పరిశోధనాత్మక కథనంలో వెల్లడి

## ఖర్గే ఊళ్లో నీళ్లేవి?

- కాంగ్రెస్ అధ్యక్షుడి సొంత జిల్లాలో మంచినీటికీ కటకటే
- తాగునీళ్లు కూడా గతిలేక పాత చేతిపంపుల పునరుద్ధరణ
- ఊరికి ఒకటోరెండో పంపులుంటే ఊరంతా అక్కడే
- ఉచిత కరెంటు ఇస్తామని ఉన్నదీ ఊడబీకిన కాంగ్రెస్
- నల్లాలో నీళ్లొస్తే అపురూపమేనంటున్న గ్రామీణ ప్రజలు
- 'నమస్తే తెలంగాణ' పర్యటనలో విస్తుపోయే నిజాలు

› 4

## కర్ణాటక కేన్స్ ప్లాంట్ తెలంగాణకు..

- కన్నడనాట పుట్టిన కంపెనీ హైదరాబాద్‌కు
- కేన్స్ సెమీకండక్టర్ ప్లాంట్ తరలింపు
- కాంగ్రెస్ అసమర్థ విధానాలే కారణం!
- ఆ సర్కారుపై ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో ఫైర్
- తెలంగాణ టీఎస్ఐపాస్ విధానంపై ప్రశంసలు

› 11

#NAYASHER #NAYASHER #NAYASHER #NAYASHER #NAYASHER
#CHOOSEBOLD
ROYAL CHALLENGE™
PACKAGED DRINKING WATER
SCAN THE QR CODE
TO LISTEN TO NAYA SHER
BY DIVINE AND JONITA
FT. VIRAT KOHLI
#NAYASHER #NAYASHER #NAYASHER #NAYASHER #NAYASHER